# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 261 పేజీలు - 6 సోమవారం 12 ఆగస్టు 2024



## విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దిన పత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.



## పార్లమెంటరీ దర్యాప్తుపై

# మోడీకి భయం

● రాహుల్ గాంధీ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్ట్11:** సెబీచైర్‌పర్సన్ మాధబీ బచ్‌పై యుఎస్ షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసర్చ్ తాజాగా చేసిన ఆరోపణలపై లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆదివారం తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సెక్యూరిటీల క్రమబద్ధీకరణ సంస్థ చిత్తశుద్ధి 'బాగా దెబ్బ తిన్నది' అని ఆయన ఆరోపించారు. ఆరోపణలపై జెపిసి దర్యాప్తునకు ప్రధాని నరేంద్ర మోడీ ఎందుకు భయపడుతున్నారో ఆ సంస్థ ఇటీవలి నివేదిక తేటతెల్లం చేస్తున్నదని రాహుల్ అన్నారు. అదానీ గ్రూప్‌నకు సంబంధించిన ఆఫ్‌షోర్ నిధుల్లో సెబీ చీఫ్ మాధబీ బచ్‌కు వాటాలు ఉన్నందున ఆ గ్రూప్‌పై చర్యకు సెబీ వెనుకాడుతున్నదని తాము అనుమానిస్తున్నామని పేర్కొంటూ హిండెన్‌బర్గ్ రీసర్చ్ శనివారం రాత్రి తాజా నివేదిక విడుదల చేసింది.చిన్న రిటైల్ మదుపరుల సంపదను పరిరక్షించే బాధ్యత గల సెబీ చిత్తశుద్ధి దాని చైర్‌పర్సన్‌పై ఆరోపణలతో తీవ్రంగా దెబ్బ తిన్నది' అని రాహుల్ 'ఎక్స్'లో వీడియో సందేశంలో పేర్కొన్నారు. సెబీ చైర్‌పర్సన్ ఇంకా ఎందుకు రాజీనామా చేయలేదో దేశంలోని మదుపరులు తెలుసుకోవాలని అనుకుంటున్నారని కూడా ఆయన అన్నారు. మదుపరులు తమ కష్టార్జితాన్ని నష్టపోతే ఎవరు జవాబుదారీ అవుతారు %ం% ప్రధాని మోడీయా లేక సెబీ చైర్‌పర్సనా లేక గౌతమ్ అదానీనా? అని రాహుల్ అడిగారు. కొత్తగా, అత్యంత తీవ్రమైన ఆరోపణలు వెలుగు చూసిన దృష్టా సుప్రీం కోర్టు మళ్లీ ఈ వ్యవహారాన్ని సు మోటోగా పరిశీలిస్తుందా అని కూడా రాహుల్ ప్రశ్నించారు. జెపిసి దర్యాప్తు గురించి, అది బహిర్గతం చేసే అంశాల గురించి ప్రధాని మోడీ ఎందుకు భయ పడుతున్నారో ఇప్పుడు సుస్పష్టం అవుతోందని రాహుల్ అన్నారు.



## ఎస్సీ రిజర్వేషన్లపై మల్లికార్జున ఖర్గే సంచలన వ్యాఖ్యలు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్ట్11:** ఎస్సీ రిజర్వేషన్ల అమలులో సుప్రీం కోర్టు తీర్పును పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే.రిజర్వేషన్ల అమలులో క్రిమిలేయర్ విధానాన్ని పాటించాలని చెప్పిన సుప్రీం తీర్పును పక్కన పెట్టాలని కేంద్రానికి సూచించారు. క్రిమిలేయర్ ఆధారంగా ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు నిరాకరించే ఆలోచనను ఖండించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పులో క్రిమిలేయర్ గురించి ప్రస్తావించిన భాగాలను తొలగిస్తూ పార్లమెంటులో చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ, దానికి మా పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీలకు క్రిమిలేయర్ వల్ల వచ్చే సమస్యల గురించి సుప్రీం న్యాయమూర్తులు ఆలోచించినట్టు లేరని ఖర్గే అభిప్రాయపడ్డారు.

## ఏటా 6 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాలనే సంకల్పంతో ఉన్నాం: మంత్రి ఉత్తమ్



**తొలి అక్షరం/భద్రాద్రి,ఆగస్ట్11:** భద్రాద్రి సీతారామ ప్రాజెక్టు 2, 3 లిఫ్ట్ ఇరిగేషన్లను సీఎం రేవంత్‌రెడ్డి పంద్రాగస్టున ప్రారంభిస్తారని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు.సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్–2ను మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం పంప్ హౌస్ ట్రయల్ రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆగస్టు 15న రూ.2 లక్షల రుణమాఫీ ప్రకటిస్తామన్నారు. ఏటా 6 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాలనే సంకల్పంతో ఉన్నట్లు తెలిపారు. 2026 ఆగస్టు 15 నాటికి ఆయకట్టులోని ప్రతి ఎకరానికి నీరిస్తామని చెప్పారు.రీడిజైన్ పేరుతో గత పాలకులు రూ.8 వేల కోట్లు వృథా చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పంప్ హౌస్‌ల పరిధిలో డిస్ట్రిబ్యూటరీ కాలువలు త్వరగా పూర్తి చేయాలన్నారు. సత్తుపల్లి ట్రంక్ పనుల్లో యాతాలకుంట టన్నెల్ పూర్తి చేయాలని చెప్పారు. జూలూరుపాడు టన్నెల్ పూర్తయితే పాలేరు వరకు గోదావరి జలాలు వస్తాయని వివరించారు.



## అగ్నిపథ్ అద్భుతమైనది..

### కేంద్రమంత్రి కీలక వ్యాఖ్యలు

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 11:**

అగ్నిపథ్ అద్భుతమైనది అని, దీంతో యువతకు ప్రతీ ఏడాది వేల ఉద్యోగాలు వస్తాయని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్‌లోని ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ జూనియర్ కాళాశాల ఫ్రెషర్స్ డే కార్యాక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన అగ్నివీర్ ఫథకంపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. దేశానికి ఆర్మీ జవాన్లే కీలమని, వాళ్లే రియల్ హీరోస్ అని అన్నారు. ఎంతో నిబద్ధతతో వేలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు.అలాగే దేశం కోసం సేవ చేయాలని మిమ్ముల్ని ఇక్కడికి పంపిన మీ తల్లిదండ్రులు నిజమైన దేశభక్తులని కొనియాడారు. ఇక అగ్నిపథ్ పథకం చాలా అద్భుతమైనదని, దీనిపై లేనిపోనివి చెప్పి విద్యార్థులు యువతను రెచ్చగొట్టేందుకు కొన్ని పార్టీలు ప్రయత్నాలు చేస్తున్నాయని చెప్పారు. దీనిపై ఆరోపణలు చేసి యువతను ఆగం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. యువత ఆలోచించాలని, ఈ పథకంతో ప్రతీ ఏడాది వేల ఉద్యోగాలు వస్తాయని, ఎంతోమంది అగ్నివీరులు తయారవుతున్నారని బండి సంజయ్ తెలిపారు.



## బీజేపీతో కలిసి కాంగ్రెస్ తెలంగాణకు అన్యాయం చేస్తోంది: హరీష్‌రావు

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 11:** తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ హామీల్లో ఒక్కటైన రైతుభరోసా ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. అలాగే, నిరుద్యోగులకు గాలికి వదిలేశారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.కాగా, హరీష్ రావు సిద్ధిపేటలో ఆదివారం మీడియాతో మాట్లాడుతూ..'తెలంగాణలో ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేతలు ఆరు గ్యారంటీలు అంటూ గొప్పలు చెప్పి.. అధికారంలోకి వచ్చాక అందరినీ మోసం చేశారు. ముఖ్యంగా రైతులను కాంగ్రెస్ సర్కార్ నిండా ముంచింది. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. ఎన్నికల హామీలు అమలు చేయకపోవడంతో? వాటిపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు. హస్తం పార్టీ అధికారంలోకి వచ్చి నెలలు గడిచింది. ఆగష్టు నెల వచ్చినా ఇంకా రైతుబంధు డబ్బులే రాలేదని అన్నారు. మరోవైపు, రైతు భరోసా ఊసే లేదని ఎద్దేవా చేశారు.ఇదే సమయంలో నిరుద్యోగులను గాలికి వదిలేశారని చెప్పుకొచ్చారు. రెండు లక్షల ఉద్యోగాలు అంటూ, జాబ్ క్యాలెండర్ అని ఎన్నో బూటకపు మాటలు చెప్పారని విమర్శించారు. రైతులు, నిరుద్యోగులు, యువత, మహిళలు ఇలా చెప్పుకుంటూ పోతే ఈ ప్రభుత్వం అందరినీ మోసం చేసిందని అన్నారు. బీజేపీతో కలిసి కాంగ్రెస్ రాష్ట్రానికి అన్యాయం చేస్తోందని సంచలన ఆరోపణలు చేశారు.

## విజయవాడకు

# మళ్లీ పూర్వ వైభవం



● మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**తొలి అక్షరం/విజయవాడ,ఆగస్టు 11:** ప్రజా జీవితంలో సిద్ధాంతాలు, విలువలు, సంప్రదాయాలను గౌరవించాలని భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ప్రజాప్రతినిధులకు ఉద్బోధించారు.పోలీసు స్టేషన్లపై, రెవెన్యూ కార్యాలయంపై పెత్తనం కాకుండా అభివృద్ధిపై నేతలు దృష్టి సారించాలని హితవు పలికారు. విజయవాడ శివారు నిడమానూరులో ఆత్మీయ సంగమం పేరుతో వెంకయ్యనాయుడు జన్మదిన వేడుకలు నిర్వహించారు. వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. ప్రజాజీవితంలో తన మొదటి అడగులు పడింది విజయవాడలోనేనని చెప్పారు.

వివరాలు 2లో

## తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీసేలా సీఎం మాట్లాడవద్దు: కేటీఆర్




## తెలంగాణలో రేషన్ లబ్ధిదారులకు గుడ్ న్యూస్..



## విజయవాడకు మళ్లీ పూర్వ వైభవం

(మొదటి పేజీ తరువాయి)

స్వరాజ్య మైదానంతో తనకు ఎంతో అనుబంధం ఉందని.. ఇప్పుడు స్వరాజ్యం వచ్చింది కాబట్టి మైదానం తీసేసినట్టు ఉన్నారంటూ వ్యాఖ్యానించారు. నేటితరం ప్రజాప్రతినిధుల ఆలోచనల్లో మార్పులు రావాలని, చట్టసభల్లో మాట్లాడేటప్పుడు మంచి భాష ఉపయోగించాలని సూచించారు. రాజ్యసభ ఛైర్మన్‌ను సైతం ధిక్కరించి కొందరి సభ్యుల ప్రవర్తనపై స్పందించారు. సంప్రదాయాలు, ఉత్తమ సంస్కారం అనివార్యమన్నారు. రాష్ట్రంలోనూ ఆ పద్ధతి పాటించకుండా బూతులు మాట్లాడిన వారికి ఇటీవలి ఎన్నికల్లో తగిన గుణపాఠం ఎదురైందన్నారు.పార్టీలు వేరైనా అంతా ప్రత్యర్థులమే తప్ప శత్రువులు కాదనే భావన ఉండాలన్నారు. ప్రభుత్వ అధికారులు సైతం చట్టప్రకారం పనిచేయాలని.. ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు రాజ్యాంగాన్ని దృష్టిలో ఉంచుకుని వ్యవహరించాలని సూచించారు. రాజధాని అమరావతి అభివృద్ధి ద్వారా విజయవాడకు మళ్లీ పూర్వ వైభవం, చైతన్యం వస్తుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, మంత్రులు కొలుసు పార్థసారథి, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బోడే ప్రసాద్, వసంత కృష్ణప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, మండలి బుద్ధప్రసాద్, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రఘురామకృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు బిగ్‌డే

● నేడే ఎమ్మెల్సీ కవిత బెయిల్ పై వాదనలు!



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 11:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఆరోపణలు ఎదుర్కొంటూ ఈడీ, సీబీఐ కేసులతో తీహార్ జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్ సోమవారం విచారణకు రానుంది. ఇప్పటికే కింది కోర్టుల్లో తన బెయిల్ పిటిషన్ కొట్టివేసిన నేపథ్యంలో, కవిత సుప్రీం కోర్టును ఆశ్రయించారు.కవిత పిటిషన్ పై సుప్రీం ద్విసభ్య బెంచ్ విచారణ జరపనుంది. జస్టిస్ గవాయి, జస్టిస్ విశ్వనాథన్ బెంచ్ ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవిత బెయిల్ పిటిషన్ ను విచారించనుంది.17నెలల పాటు ఇదే కేసులో జైల్లో ఉన్న ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాకు ఇదే బెంచ్ బెయిల్ మంజూరు చేసింది. కేసు విచారణ సందర్భంగా ఇంకా ఎంత కాలం ఓ వ్యక్తిని జైల్లో పెడతారు, ఇది ప్రాథమిక హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుంది. విచారణ త్వరగా పూర్తి చేయాల్సిందేనంటూ కామెంట్ కూడా చేసింది. దీంతో కవితకు బెయిల్ వస్తుందని బీఆర్ఎస్ నేతలంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న తరుణంలో ఇదే బెంచ్ మీదకు కవిత పిటిషన్ విచారణకు వస్తుండటంతో బెయిల్ వస్తుందన్న నమ్మకంతో ఆ పార్టీ నేతలున్నారు.పైగా, కేటీఆర్ కూడా వచ్చే వారం కవితకు బెయిల్ వస్తుంది అని నమ్మకంగా చెప్పారు. ఇప్పటికే సీనియర్ లాయర్లతో కేటీఆర్, హరీష్ రావులు చర్చలు జరిపారు. కేసును విచారించే ధర్మాసనం కూడా సిసోడియా కేసులో విచారణ జరిపి ఉన్న నేపథ్యంలో అదే రిజల్ట్ వస్తుందని భావిస్తున్నారు. మొత్తంగా సోమవారం బీఆర్ఎస్ కు బిగ్ డేగా మారనుంది.

## బీసీలు సంఘటితమైతే సాధించలేనిది ఏమీ లేదు

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 11:** కులాలుగా వేర్వేరు గుర్తింపు కలిగి ఉన్నప్పటికీ బీసీలుగా సంఘటిత శక్తిని ప్రదర్శిస్తే సాధించలేనిది ఏమీ లేదని తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావ్ అన్నారు.కులాలను అన్నిటిని ఐక్యం చేసే సిద్ధాంత భావజాల వ్యాప్తి జరగడం ఎంతైనా అవసరమని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం ఖైరతాబాద్ లోని మోడ్రన్ ఫంక్షన్ హాల్ లో బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా వేదిక రాష్ట్ర అధ్యక్షులు కాటం నరసింహ యాదవ్ వ్యవహరించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్రావు ఆత్మీయ అతిథులుగా శాంతి కుమార్, వెంకటేష్ గౌడ్ ఆంజనేయులు గౌడ్, తమ్మురు శ్రీరాములు, కోరే రాజ్ కుమార్ ,రుక్మిణి తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చిన వివిధ బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.డాక్టర్ వకుళాభరణం ప్రసంగిస్తూ ఉద్యమాన్ని దశల వారీగా నిర్మించాలన్నారు. మేధావులు, సామాజికవేత్తలు, విద్యావేత్తలు, కుల సంఘాల ప్రతినిధులు ఇతర స్థాయిలలోని ప్రతినిధులను ఏకం చేసి సమిష్టిగా “సిద్ధాంతం” ను రూపొందించాలన్నారు. అనవసర విమర్శలలతో కాలం వృథా చేయరాదన్నారు. నిర్మాణాత్మకంగా వ్యవహరించాలన్నారు.”ఐక్యత”అనే సిద్ధాంత భావజాలం సంఘటితం కావాలని పిలుపునిచ్చారు.



# రైతు బాగుంటేనే.రాష్ట్రం బాగుంటుంది చంద్రబాబూ!

**తొలి అక్షరం/అమరావతి,ఆగస్టు 11:** రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని గుర్తుపెట్టుకోండి చంద్రబాబూ అని సూచించారు వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్. ఈ మేరకు ఎక్స్‌లో ట్వీట్ చేసిన జగన్.023-24 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఉచిత పంట బీమా ప్రీమియంను ఇప్పటివరకూ చెల్లించలేదు.దీనివల్ల రైతులకు ఉచిత పంటలబీమా చెల్లింపులు నిలిచిపోయే ప్రమాదం ఏర్పడిందన్నారు.ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఉచిత పంటల బీమా ప్రీమియంను మా ప్రభుత్వ హయాంలో ప్రతి ఏటా ఏప్రిల్-మే నెలలో చెల్లించి నష్టపోయిన రైతులను జూన్‌లో ఆదుకున్నాం. ఖరీఫ్ పంట వేసే సమయానికి రైతులపై పైసా భారంపడకుండా ఉచిత పంటల బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించి సమర్థవంతంగా అమలు చేశాం. రాష్ట్ర ప్రభుత్వం ప్రీమియం చెల్లించిన వెంటనే కేంద్రం కూడా వెంటనే తన వాటా కూడా విడుదలచేస్తుంది. ఇదిజరిగిన సుమారు 30 రోజుల్లోగా బీమా కంపెనీ పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లిస్తుంది. ఇదే మాదిరిగా మా ప్రభుత్వ హయాంలో 54.55 లక్షల మంది రైతులకు గతంలో ఎన్నడూలేని విధంగా రూ.7,802 కోట్లు అందించి వారికి అండగానిలిచాం. తద్వారా ఉచిత పంటల బీమా విషయంలో మన రాష్ట్రం దేశంలో పలు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు.అయితే 2023-24 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఎన్నికల కోడ్ కారణంగా ప్రీమియం చెల్లింపులు నిలిచిపోయాయి. ఆతర్వాత వచ్చిన మీ ప్రభుత్వం వెంటనే స్పందించి చెల్లించాల్సి ఉన్నప్పటికీ దానిగురించి పట్టించుకోవడంలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ ప్రీమియం కట్టకపోవడంతో కేంద్రం కూడా తన వాటాను ఇప్పటికీ ఇవ్వలేదు. ఇప్పటికి జూన్, జులై మాసాలు గడిచిపోయాయి. ఆగస్టు నెలలో పక్షం రోజులు పూర్తికావొస్తున్నాయి. అయినా మీ ప్రభుత్వంలో ఎలాంటి కదలికలేకపోవడం అత్యంత విచారకరం. ఈ సంవత్సరం కోస్తాలో అతివృష్టి, రాయలసీమలో కరువు వల్ల పంటల దెబ్బతినే ప్రమాదం నెలకొంది. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనతవల్ల రైతులు తీవ్రంగా నష్టపోతారు. ఇప్పటికైనా మేలుకుని వెంటనే ఉచిత పంటల బీమా ప్రీమియం తక్షణమే చెల్లించి రైతులకు పంటల బీమా కింద చెల్లింపులు జరిగేలా చర్యలను చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాను అన్నారు.అలాగే రైతుకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా సొమ్ము ఏటా రూ.20వేలు ఇస్తామని సూపర్ సిక్స్ హామీల్లో పేర్కొన్నారు. మీరిచ్చే పెట్టుబడి సహాయం కోసం రైతులంతా ఎదురుచూస్తున్నారు. ఖరీఫ్ సీజన్ దాదాపు పూర్తికావొస్తున్నా ఇప్పటివరకూ దీనిపై ఎలాంటి ప్రకటనా లేదు.



మా ప్రభుత్వ హయాంలో కోవిడ్‌తో ప్రపంచ ఆర్థికవ్యవస్థలన్నీ కుదేలైనా క్రమం తప్పకుండా రైతులకు రైతు భరోసా అందించాం. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా సీజన్లో రైతు భరోసా చెల్లించాం. 53.58 లక్షల మంది రైతులకు రూ.34,288 కోట్లు పెట్టుబడి సహాయం చేశాం. ఇప్పుడు మళ్లీ రైతులు పెట్టుబడులకోసం బ్యాంకులచుట్టూ, వడ్డీవ్యాపారులు చుట్టూ మళ్లీ తిరిగే పరిస్థితులను తీసుకొచ్చారు. వెంటనే పెట్టుబడి సహాయం కింద రైతులకు మీరు ఇస్తానన్న డబ్బులసహా, ఇన్సూరెన్స్ ప్రీమియంకట్టి ఆ 2023-24కు సంబంధించిన ఇన్సూరెన్స్ సొమ్మును తక్షణమే విడుదలచేయాలని డిమాండ్ చేశారు జగన్.

# గ్యారంటీలను అందిస్తాం.. పేదవారిని ఆదుకోవడమే మా లక్ష్యం: మంత్రి దామోదర

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 11:** గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ పథకాలను నిర్వీర్యం చేసిందన్నారు మంత్రి దామోదర రాజనర్సింహ. కాంగ్రెస్‌కు కార్యకర్తలే బలమని ఆయన చెప్పుకొచ్చారు.ఇదే సమయంలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తామన్నారు.కాగా, మంత్రి దామెదర ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ కార్యకర్తల దయతోనే మాకు పదవులు వచ్చాయి. మా కోసం పనిచేసే వారికి నామినేటెడ్ పదవులు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం. ఆరు గ్యారంటీల్లో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కింది. ఆగస్టు 15వ తేదీన రెండు లక్షల రుణమాఫీ చేస్తాం. సంక్షేమంతో పేదవాడిని ఆదుకోవాలన్నదే కాంగ్రెస్ లక్ష్యం.అందులో భాగంగానే ఆర్టీసీలో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించాం. ఆరోగ్యశ్రీ పథకాన్ని ఐదు లక్షల నుంచి పది లక్షల వరకు పెంచిన ఘనత కాంగ్రెస్ పార్టీదే.



ప్రతీఏటా ఆరోగ్యశ్రీ పథకం అమలు చేయడం ద్వారా రూ.580 కోట్లు ప్రభుత్వంపై భారం పడుతోంది. అయినా పేదల కోసం ?ప్రభుత్వం ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉంది. గత ప్రభుత్వం కాంగ్రెస్ పథకాలను నిర్వీర్యం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధానంగా విద్యా, వైద్యంపైనే ప్రత్యేక దృష్టి సారించింది. ప్రభుత్వ ఆసుపత్రిలో 134 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా పేదలకు అందజేస్తోంది.అవసరం ఉన్న చోట డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. ప్రతీ 20 కిలోమీటర్లకు ఒక డయాలసిస్ సెంటర్ ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. జాతీయ రహదారిపై ప్రమాదాల్లో గాయపడిన వారిని రక్షించేందుకు ప్రతీ 35 కిలోమీటర్లకు ఒక ఎమర్జెన్సీ అంబులెన్స్ ఏర్పాటుతో పాటు 20 నిమిషాల్లో ఆసుపత్రికి తరలించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. జాతీయ రహదారిపై 35 కిలోమీటర్ల దూరంలోని ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయి. దేవరకద్రలో వంద పడకల ఆసుపత్రి మంజూరు అయ్యింది. కొత్తకోటలో 50 పడకల ఆసుపత్రికి మంజూరుకి అనుమతులు ఇస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం పేదవాడికి పండుగను తీసుకువస్తుంది అంటూ కామెంట్స్ చేశారు.

## తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీసేలా సీఎం మాట్లాడవద్దు: కేటీఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 11:** తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేలా సీఎం మాట్లాడవద్దని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. భారాస హయాంలో రాష్ట్రంలో పెట్టుబడులకు అమరరాజాను ఒప్పించేందుకు కష్టపడ్డామని చెప్పారు.రూ.9500 కోట్ల పెట్టుబడులకు ఆ సంస్థ ముందుకొచ్చిందన్నారు. రాజకీయ విభేదాలతో తెలంగాణకు నష్టం జరగకూడదని చెప్పారు. కార్నింగ్ ప్లాంట్, అమరరాజా కంపెనీలు రాష్ట్రం నుంచి వెళ్లిపోతే తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. పెట్టుబడిదారులకు ఇచ్చిన హామీలు రాష్ట్ర ప్రభుత్వం గౌరవిస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందనడం సీఎం మానేయాలని వ్యాఖ్యానించారు.

### యూట్యూబ్ మాజీ సీఈవో మృతికి సంతాపం

యూట్యూబ్ మాజీ సీఈవో సుశాన్ వొజ్కికి మరణవార్త చాలా బాధ కలిగించిందని కేటీఆర్ అన్నారు. అత్యంత డైనమిక్‌గా ఉండే వొజ్కికి ఎంతో తెలివైన వారని.. ఆమెతో పలు సందర్భాల్లో మాట్లాడటం ద్వారా చాలా నేర్చుకున్నానని తెలిపారు. వొజ్కికి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు. ఆమె కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## సాగర్‌కు పోటెత్తిన పర్యాటకులు.. భారీగా ట్రాఫిక్ జామ్



**తొలి అక్షరం/నల్గొండ జిల్లా,ఆగస్టు 11:** నాగార్జున సాగర్‌కు పర్యాటకుల తాకిడి పెరగడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఆదివారం సెలవు దినం కావడంతో తెలుగు రాష్ట్రాల నుంచి ప్రాజెక్ట్ అందాలను చూసేందుకు పర్యాటకులు భారీగా తరలివచ్చారు.దీంతో సాగర్ పరిసర ప్రాంతాదలు కిటకిటలాడాయి. ట్రాఫిక్ జామ్ కారణంగా అంబులెన్స్ ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకోవడంతో రోగి, బంధువులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండలా మారింది. వారం రోజులుగా ప్రాజెక్టు క్రస్ట్‌గేట్ల నుంచి దిగువకు నీటి విడుదల కొనసాగుతోంది. మరోవైపు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు డ్యామ్ వద్ద సీఆర్పీఎఫ్ సిబ్బంది అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. రాజకీయ నాయకుల సిఫార్సు ఉన్నవారిని మాత్రమే డ్యామ్ పైకి పంపుతున్నారని పర్యాటకులు ఆరోపిస్తున్నారు.

## దాడుల కోసం.. అమిత్ షా సుపారీ తీసుకున్నారు: సంజయ్ రౌత్



**తొలి అక్షరం/ముంబై,ఆగస్టు 11:** ఇతర పార్టీ చీఫ్‌ల కాన్వాయ్‌లే లక్ష్యంగా బీజేపీ, మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్ఎస్) పార్టీల కార్యకర్తలు దాడులు చేయటాన్ని ఇలాగే కొనసాగిస్తే.. తాము కూడా భవిష్యత్తులో ప్రతీకారం తీర్చుకుంటామని శివసేన(యూబీటీ) నేత సంజయ్ రౌత్ వార్నింగ్ ఇచ్చారు. తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. థానేలో శనివారం శివసేన(యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే కాన్వాపై ఎంఎన్ఎస్ కార్యాకర్తలు దాడి చేశారు. ఈ ఘటనపై ఆదివారం సంజయ్ రౌత్ మాట్లాడారు. అహ్మద్ షా అబ్దాలీ (హోంశాఖ మంత్రి అమిత్ షాను పరోక్షంగా ఉద్దేశిస్తూ..)కు మహారాష్ట్రంలో దాడుల ద్వారా అరాచకం వ్యాప్తి చేయాలని ఢిల్లీలో ఉండే కేంద్ర పాలకులు సుపారీ ఇచ్చారని మండిపడ్డారు.‘ఉద్ధవ్ ఠాక్రే కాన్వాయ్‌పై శనివారం రాత్రి దాడి జరిగింది. ఇలాంటి చేయాలనే వాళ్లు ఉన్నారు. అమిత్ షా ఇలాంటి దాడులు చేయించడానికి ఢిల్లీ నుంచి సుపారీ అందుకున్నారు. ఎన్ఎన్ఎస్ కార్యకర్తలను ఇటువంటి పనులు చేయించుకోవడానికి ఉపయోగించుకుంటున్నారు. కానీ సదరు నేతలు మాత్రం ఢిల్లీ నుంచి సుపారీ తీసుకొని సైలెంట్‌గా ఉంటున్నారు. ఇలా దాడులకు తెగపడటం మహారాష్ట్రకు మంచిది కాదు. నేను ఏ పార్టీ పేరును ప్రస్తావించటం లేదు. కానీ, కొన్ని పార్టీలు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ఇప్పటి నుంచే కుట్రలు పన్నుతున్నారు’ అని మండిపడ్డారు.

## తెలంగాణలో రేషన్ లబ్ధిదారులకు గుడ్ న్యూస్..



**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 11:** రేషన్ లబ్ధిదారులకు గుడ్ న్యూస్.. వచ్చే ఏడాది నుంచి రేషన్ లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేయాలని తెలంగాణ క్యాబినెట్ సబ్‌కమిటీ నిర్ణయించింది. చౌకధర దుకాణాలు, మధ్యాహ్న భోజన పథకం ద్వారా ఏటా 24లక్షల టన్నుల దొడ్డు బియ్యం పంపిణీ జరుగుతోందన్న సబ్ కమిటీ.. దీనిలో సగానికి పైగా దారి మళ్లుతున్నట్లు గుర్తించింది.రేషన్ కార్డులతో పాటు ఆరోగ్యశ్రీ కార్డులను స్మార్ట్ కార్డుల రూపంలో ఇవ్వాలని నిర్ణయించింది. కుటుంబ సమగ్ర ఆరోగ్య వివరాలతో వీటిని జారీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. గత 10 ఏళ్లలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. దీనిపై ఇప్పటికే స్పందించిన ప్రభుత్వం.. కొత్త రేషన్ కార్డులను త్వరలోనే ఇస్తామని వెల్లడించింది.

# ఉల్లోజి నరసయ్య మృతికి సంతాపం తెలిపిన జిల్లా మాల మహానాడు నేతలు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్ట్11:** ఖమ్మం నగరం ఉల్లోజి నరసయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గత రాత్రి తుది శ్వాస విడిచారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటేటి వీరభద్రయ్య, గౌరవ సలహాదారులు పల్లా రాజశేఖర్ పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ....ఉల్లోజి నరసయ్య ప్రభుత్వ ఉద్యోగిగా ఎంపీడీవో బాధ్యతలు నిర్వర్తించి ఉద్యోగంలో ఒక సురుకైన ఉద్యోగిగా అనేక మన్న నలు పొంది ఉద్యోగరీత్యా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు వారు లేని లోటు తీరనిది వారికి మాల మహానాడు తరపున శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబానికి ఓదార్పునిచ్చి కుటుంబానికి మనోధైర్యం నింపారు. మాల మహానాడు గౌరవ సలహాదారులు పల్లా రాజశేఖర్, నగర స్టీరింగ్ కమిటీ సభ్యులు కొరివి దయానంద్, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య, నగర ఉపాధ్యక్షులు తలారి రాధాకృష్ణ, దాసరి శ్రీనివాస్, కొరివి భాస్కర్, కరాటే వేణు, తదితరులు పాల్గొని నరసయ్య మృతికి సంతాపం తెలియజేసి శ్రద్ధాంజలి ఘటించారు.

# ఆటో యూనియన్ నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవ ఎన్నికైన మంగళపల్లి ప్రతాప్





**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,ఆగస్ట్11:** తొర్రూర్ డివిజన్ కేంద్రంలో నేడు తొర్రూర్ టు కే సముద్రం ఆటో యూనియన్ నాయకుల సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా మంగళపల్లి ప్రతాప్ ప్రధాన కార్యదర్శి గూడెల్లి వెంకన్న ఉపాధ్యక్షులు నరేష్ కోశాధికారి చెడుపాక యాకన్న సలహాదారులుగా మంగళపల్లి వెంకన్న మంగళపల్లి కన్నీబాయ్ నక్క లక్ష్మణ్ దేవి కార్యనిర్వహణ అధికారిగా రాజిరెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నూతన అధ్యక్షుడు ప్రతాప మాట్లాడుతూ..తన నియామకాని సహకరించిన ఆటో యూనియన్ నాయకులకు,మిత్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆటో యూనియన్ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని స్పష్టం చేశారు.

# వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్యనీ కలిసిన తొలి అక్షరం ఎడిటర్ డా.పస్తం సైదులు




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి,ఆగస్ట్11:** వర్ధన్నపేట నూతన ఏసిపి నర్సయ్య ను వర్ధన్నపేట లోని ఏసిపి కార్యాలయంలో తొలి అక్షరం చైర్మన్,ఎడిటర్ డా.పస్తం సైదులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలి

**- నేటి యువత రేపటి భావి భారత పౌరులు**

**- వర్ధనపేట ఎసిపి ఏ.నర్సయ్య**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్ట్11:** ప్రతి ఇంట్లో పిల్లల పై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలని వర్ధనపేట ఎసిపి ఏ.నర్సయ్య సూచించారు.ఆదివారం తొలి అక్షరం రాష్ట్ర ప్రతినిధి తో ముఖముఖీ సందర్భంగా ఎసిపి ఏ.నర్సయ్య మాట్లాడుతూ...నేటి యువత రేపటి భావి భారత పౌరులని అన్నారు.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తుపనియలకు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని ఆందోళన వ్యక్తంచేశారు.సమాజంలో పెరుగుతున్న సాంకేతికత కారణంగా చిన్న పిల్లలు సెల్ ఫోన్ వాడకం పెరగడం వల్ల ఆలోచనా విధానం మారిపోతుందని హెచ్చరిం చారు.దీని వల్ల అనేక నష్టాలు వస్తున్నాయని అన్నారు.ఒక పరిణతి వచ్చే వరకు సెల్ ఫోన్ ఇవ్వకపోవడం మంచిదని తల్లిదండ్రులకు సూచించారు. సమాజంలో యువత మంచి,చెడు లు తెలుసుకొని క్రమ శిక్షణతో మెలగాలని కోరారు.




# జర్నలిస్టులకు కేటాయించిన స్థలంలో ఇళ్ల నిర్మాణానికి పూర్తి సహకారం

**- ఎమ్మెల్యే గాంధీని కలిసిన శేరిలింగంపల్లి జర్నలిస్టులు - ఎమ్మెల్యే గాంధీ హామీ**





**తొలి అక్షరం/శేరిలింగంపల్లి,ఆగస్ట్11:** శేరింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని ఆదివారం శేరిలింగంపల్లి మండల జర్నలిస్టులు కలిశారు.శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ (టీయుడబ్ల్యూజే)ఆధ్వర్యంలో రాష్ట్ర,జిల్లా స్థాయి జర్నలిస్టు నాయకులతో కలిసి ఎమ్మెల్యే ను కలిసిన జర్నలిస్టులు తమ ఇళ్ల నిర్మాణం కోసం ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రం అందజేశారు.ఎమ్మెల్యే గాంధీ సహకారంతో గతంలో చందానగర్ లోని సర్వే నెంబర్ 174లో కేటాయించిన 1 ఎకరం స్థలంలో జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని కోరారు.(టీయుడబ్ల్యూజే) రాష్ట్ర నాయకులు పైళ్ల విఠల్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్,జిల్లా ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తో సమావేశమై ఇళ్ల నిర్మాణం పై చర్చించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ... దశాబ్దాలుగా శేరిలింగంపల్లి లో జర్నలిస్టులుగా పనిచేస్తూ సొంత ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టుల కోసం ఎమ్మెల్యే గాంధీ సహకారంతో 2023లో 1 ఎకరం భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని అన్నారు.చందానగర్ లోని సర్వే నెంబర్ 174లో గల 1ఎకరం భూమిని శేరిలింగంపల్లి జర్నలిస్టుల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం కోసం నాటి రంగారెడ్డి కలెక్టర్ హరీష్ ప్రొసీడింగ్ నెంబర్ ఎల్బి1/2533/2023ని 2023వ సంవత్సరం సెప్టెంబర్ 19వ తేదీన జారీ చేశారని,స్థానిక రెవెన్యూ అధికారులు సైతం సర్వే,పంచనామా నిర్వహించి స్థలాన్ని అప్పగించారని తెలిపారు.తమకు కేటాయించిన భూమిలో ఎమ్మెల్యే గాంధీ చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. జర్నలిస్టుల ఇళ్ల కోసం కేటాయించిన భూమిలో ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని, భూమి కేటాయింపులో ముందుండి మంజూరు చేయించిన ఎమ్మెల్యే గాంధీ ఇళ్ల నిర్మాణంలో సైతం సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు చందానగర్ కేటాయించిన భూమిలో ఇళ్ల నిర్మాణం కోసం తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో శేరిలింగంపల్లి టెంజు మాజీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి,ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి,గౌరవ అధ్యక్షుడు పి.అమృత్ గౌడ్,ఉపాధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, కోశాధికారి లక్ష్మీనారాయణ, టెంజు అధ్యక్షు డు పి.సాగర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కె.కిషోర్ కుమార్,ప్రెస్ క్లబ్,టెంజు నాయకులు,జర్నలిస్టులు ఎల్లేష్,ఖదీర్, షకీల్,కె. రాజు,రాజేష్ గౌడ్,అనిల్ కుమార్ ముదిరాజ్, క్రిష్ణా సాగర్,శివ ముదిరాజ్,ప్రశాంత్ రెడ్డి, హేమంత్ రెడ్డి,యాదయ్య,ప్రభాకర్ రెడ్డి,దేవేందర్, సురేష్,రాజు,ఆనంద్ గౌడ్,సత్యం,రామకృష్ణ,మల్లేష్, శ్రీనివాస్,రాజేష్,రాకేష్,భాస్కర్,అశోక్,కర్రబాబు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

---

# పిడిఎస్యు రాష్ట్ర విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**- ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మస్తాన్**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్ట్11:** పిడిఎస్యు తిరుమలయపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 16,17,18 తేదిన సిద్దిపేటలో పిడి ఎస్ యు రాష్ట్ర విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ఆదివారం ఎస్టీ బాయ్స్ హాస్టల్ లో కరపత్రాల ఆవిష్కరించడం జరిగింది.పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మస్తాన్ మాట్లాడుతూ... తిరుమలయపాలెం మండల కేంద్రంలో ఉన్న హాస్టల్లో నెలకొన్న సమస్యను పరిష్కరించాలని వర్షం వస్తే హాస్టల్స్ లో కురుసుకుంటూ నీరు ఆగుతూ మారిపోయిన పరిస్థితి మండల కేంద్రంలో ఉన్న పరిస్థితి కనపడతా ఉంది.హాస్టల్ విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్ చార్జీలు పెంచాలి గురుకులాల సమస్యలను పరిష్కరించాలి స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ తక్షణమే విడుదల చేయాలి శిథిలా వ్యవస్థలో ఉన్న పాఠశాలలు కళాశాలలు హాస్టల్స్ గురుకులాల నూతన భవనాలు నిర్మించాలి. అధిక ఫీజులు తీసుకుంటున్న ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలనీ వారు అన్నారు.రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం పై విద్యార్థులు నిరుద్యోగులు గంపెడంత ఆశలు పెట్టుకున్నారు కానీ కనీసం విద్యాశాఖ మంత్రిని నియమించలేకపోవడం దౌర్భాగ్యమైన పరిస్థితి,విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయిస్తామని నేటి అసెంబ్లీ సమావేశాలలో 7.31 శాతానికి కుదించడం చాలా దారుణం,ఒకవైపు నిరుద్యోగ సమస్య మరోవైపు విద్యారంగ సమస్యలు ఇవన్నీ కేంద్రీకృతమై విద్యార్థులను యువకులను అంధకారం లోకి నెట్టు వేసే దుస్థితి దేశంలో మోడీ ప్రభుత్వం మూడవసారి గద్దెనెక్కిన తర్వాత విద్యార్థులను పట్టించుకున్న ఊసే లేదు నాటి ప్రభుత్వ నుండి నేటి ప్రభుత్వం వరకు విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు పాలకులు మారిన ప్రభుత్వాలు మారినా విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా నెలకొల్ప బడ్డాయి ఇటువంటి సందర్భంలో పిడిఎస్యు రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు తెలంగాణలో నిర్వహించడం ఒక గొప్ప చరిత్రత్మక మైనదని వారు అన్నారు.ఇందులో ప్రధానమైన అంశాలు విద్యారంగ పరిస్థితులు, కర్తవ్యాలు ప్రొఫెసర్ కె.లక్ష్మీనారాయణ,(ఎచ్సియు) మతం ఫాసిజం పై గొర్రెపాటి మాధవరావు, హెచ్ఆర్ఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు పోటు ప్రసాద్,ఐఎఫ్టి యు జాతీయ ఉపాధ్యక్షులు నూతన ప్రజాస్వామిక విప్లవం పి సూర్యం,పిడిఎస్యు నిర్మాణం పని విధానం పి మహేష్,పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు అంశాలపై వివరిస్తారు.విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.పిడిఎస్యు ఖమ్మం జిల్లా నాయకులు గాంధీ,మండల కార్యదర్శి వంశి రవితేజ,విద్యార్థులు పాల్గొన్నారు.

---

# అసంపూర్తి జీపి భవనానికి మోక్షం ఎప్పుడో...?

**- మూడేళ్లయిన పూర్తికాని నిర్మాణం**

**- శిథిలావస్థ భవనములో అవస్థలు పడుతున్న అధికారులు - నిధుల కొరతతో నిలిచిపోయిందన్న కాంట్రాక్టర్ - నిర్మాణం పూర్తి చేసి వెంటనే ప్రారంభించాలని గ్రామస్తుల డిమాండ్**





**తొలి అక్షరం/నెల్లికుదురు,ఆగస్ట్11:** గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు వాటి అభివృద్ధితోనే దేశ అభివృద్ధి అంటూ వివిధ పార్టీల నాయకులు ప్రజా ప్రతినిధులు ప్రసంగాలు ఇస్తున్నప్పుడు తరచుగా వింటూనే ఉన్నాం,మూడేళ్లయిన పంచాయతీ భవనం పూర్తికాక ప్రారంభానికి నోచుకోక ఉత్సాహ విగ్రహం వలె దర్శనమిస్తుంది.గ్రామ స్వరాజ్యానికి కేంద్రమైన పంచాయతీ భవనం అసంపూర్తిగా నిలిచిపోవడం గమనార్హం,గత ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం లక్షల రూపాయలు వెచ్చించి నూతన పంచాయతీ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టింది.అయితే కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగానూ గత పాలకుల నిర్లక్ష్యం మూలంగానూ అధికారుల నిర్లక్ష్యం మూలంగానో భవనం అసంపూర్తిగానే మిగిలిపోయింది.వివరాల్లోకి వెళ్తే మహబూబాద్ జిల్లా నెల్లికుదురు మండలం రావిరాల గ్రామంలో గత మూడు సంవత్సరాల క్రితం ఎన్ఆర్జిఎస్ నిధుల నుంచి 14లక్షల భారీ వ్యయంతో నాటి ఎమ్మెల్యే బి.శంకర్ నాయక్ 2021 లో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి శ్రీకారం చుట్టారు.గ్రామానికి చెందిన సర్పంచ్ ఉప సర్పంచ్ లాకు భవన నిర్మాణ పనులను అప్పగించడం జరిగిందని కానీ నిర్మాణ పనులను ప్రైవేట్ కాంట్రాక్టర్ కు అప్పగించడం జరిగినట్లు సమాచారం.కాంట్రాక్టర్ నిధుల కొరత మూలంగానే జిపి భవన నిర్మాణ పనులు అసంపూర్తిగా మధ్యలోనే ఆపివేయడం జరిగినట్లు గ్రామస్తులు వెల్లడించారు.ప్రభుత్వం నిధులు వెచ్చించి కొత్త భవనాన్ని పూర్తిచేయాలని గ్రామస్తులు కోరుచున్నారు.పాత గ్రామపంచాయతీ భవనం 1979లో నాటి మానుకోట సమితి ప్రెసిడెంట్ రావూరి వీరయ్య హయాంలో నిర్మించి ప్రారంభించడం జరిగిందని భవనం నేడు శిథిలావస్థితిలో ఉండి కూలిపోవడానికి సిద్ధంగా వుందని గ్రామస్తులు అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అసంపూర్తిగా ఉన్న పంచాయతీ భవనం వాడకుండా నిరుపయోగంగా ఉంచితే త్వరగా స్త్రీల వ్యవస్థకు చేరే అవకాశం తో పాటు గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతుందని స్థానికులు వాపుతున్నారు.గ్రామ అభివృద్ధి కోసం అధికారులు పాలకవర్గ సభ్యులు నిర్వహించవలసిన సమావేశాలు నేటికీ శిథిలావస్థలో ఉన్న పాత భవనంలోనే కొనసాగుతున్నాయి.అసంపూర్తిగా ఉన్న పంచాయతీ భవనాన్ని పూర్తి చేయడానికి అధికారులు చొరవచూపాలని గ్రామప్రజలు కోరుతున్నారు. మరి స్థానిక శాసనసభ్యులు చొరవచూపుతారా లేదా వేచి చూడాల్సిందే మరి.

**స్థానిక శాసనసభ్యుని దృష్టికి తీసుకెళ్లాం**

**రాచ వెంకట్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు (రావిరాల)**

గ్రామానికి మంజూరైన కొత్త గ్రామపంచాయతీ భవనం అసంపూర్తిగా నిలిచిపోయిన విషయం స్థానిక శాసనసభ్యులు డాక్టర్ ముఖ్య మురళి నాయక్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని. విషయం పై ఎమ్మెల్యే స్పందిస్తూ నిధుల మంజూరుకి కృషి చేయడం జరుగుతుందని ఆమె హామీ ఇచ్చారన్నారు.త్వరలోనే అసంపూర్తిగా నిలిచిపోయిన జిపి భవనాన్ని పూర్తిచేసి ఎమ్మెల్యే మురళి నాయక్ చేతుల మీదుగా ప్రారంభించడంజరుగుతుందన్నారు.



# జర్నలిస్టులు సమస్యలను ధీటుగా ఎదుర్కోవాలి చావు పరిష్కారం కాదు

**- ఆర్థిక ఇబ్బందుల్లో జర్నలిస్టులు - యువ జర్నలిస్టు ఆత్మహత్య శోచనీయం - ప్రభుత్వం యోగి కుటుంబాన్ని ఆదుకోవాలి - ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎండి రియాజ్,ప్రధాన కార్యదర్శి ఆర్. వీరాంజీ**



**తొలి అక్షరం/మరిపెడ,ఆగస్ట్11:** సమాజం శ్రేయస్సులో జర్నలిస్టు పాత్ర అత్యంత కీలకమని, ప్రభుత్వానికి ప్రజలకు వారధులుగా పని చేసే జర్నలిస్టులు నేడు ఆర్థికంగా, మానసికంగా నలిగిపోతున్నారు.మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మొహమ్మద్ రియాజ్ పాషా,ప్రధాన కార్యదర్శి రాంపెల్లి వీరాంజీ, అన్నారు.ఆర్థిక ఇబ్బందులతో కుమార్తె తో సహా ఆత్మహత్య చేసుకున్న వరంగల్ కు చెందిన జర్నలిస్టు యోగి,ఆయన కుమార్తె చిత్ర పటానికి మరిపెడ మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం మరిపెడ మండల కేంద్రలోని కార్గిల్ స్తూపం వద్ద కొవ్వొత్తుల నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రియాజ్ పాషా మాట్లాడుతూ...సమాజ హితం కోసం పోరాడే జర్నలిస్టులు సమస్యలను ధీటుగా ఎదుర్కోవాలని యువ జర్నలిస్టు నేడు ఆత్మహత్య చేసుకోవడం శోచనీయమన్నారు.ప్రభుత్వం యోగి కుటుంబానికి అండగా నిలవాలని,వారి కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు.నేడు సమాజంలో జర్నలిస్టులు ఆర్థికంగా, మానసికంగా నలిగిపోతున్నారని,యాజమాన్యాల టార్గెట్లు,ఫీల్డ్ మీద ఇబ్బందులు ఇలా అన్ని విధాలా నేడు జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వాలు జర్నలిస్టుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నిరుపేద జర్నలిస్టులకు ఇల్లు,హెల్త్,బస్ పాస్,రైల్వే పాస్,ప్రయివేటు పాఠశాలలు కళాశాలల్లో రాష్ట్రంలోని ఏ ప్రాంతంలో అయిన రాయితీ కల్పించాలని కోరారు.ప్రజల సమస్యలు ప్రభుత్వానికి నివేదిస్తూ,ప్రభుత్వ పాలన దక్షితను ప్రజల్లోకి తీసుకెళ్తూ వారధులుగా పని చేస్తూ కుటుంబాలకు దూరంగా ఉంటున్న జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమనికి కాంగ్రెస్ మరిపెడ పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్,సిపిఎం మండల కార్యదర్శి దుండీ వీరన్న,నాయకుడు గుండగాని మధుసూదన్,పట్టణ వాసులు అలువల శ్రీధర్,రహీం,స్థానికులు సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ సలహా దారులు శ్రీరంగం శ్రీనివాస్,గాడిపెల్లి శ్రీశైలం,పసునూటి వేణు,కోశాధికారి మచ్చ రాజేష్,ఆర్గనైజింగ్ కార్యదర్శి జిన్నా లచ్చన్న, సహాయ కార్యదర్శి పోతుల గోవర్ధన్,మహేందర్, సభ్యులు వంకాయల పాటి తిరుమలరావు,రాజేష్, ఉమేష్,సాయి,సంజీవలు పాల్గొన్నారు.


# జర్నలిస్టు యోగి కుటుంబాన్ని ప్రభుత్వాన్ని ఆదుకోవాలి

**- యోగి మరణంతో దిగ్భ్రాంతికి లోనై కలం కార్మికులు**

**- ప్రజా సంఘాల నాయకులు జర్నలిస్టు నేతలు ఘన నివాళులు**



**తొలి అక్షరం/నెల్లికుదురు,ఆగస్ట్11:** జర్నలిస్టు యోగి రెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వ ఆదుకోవాలని ప్రజా సంఘాల నాయకులు జర్నలిస్టు నేతలు ప్రభుత్వము ను డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక మండల కేంద్రములో మండల జర్నలిస్టు ల ఆద్వర్యంలో జర్నలిస్టు యోగి రెడ్డి కూతురు అద్యా లాకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాసంఘాల నాయకులు రాజకీయ నాయకులు జర్నలిస్టులు మాట్లాడుతూ... ఆత్మహత్య చేసుకున్న తొలి వెలుగు జర్నలిస్టు యోగి దారుణానికి ఒడిగట్టడం చాలా బాధాకరమని ఇలాంటి సంఘటనలు పునరవృతం కాకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తు జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించడంలో నిర్లక్ష్య ధోరణి విడనాడాలని అన్నారు.ప్రభుత్వాలు తమ పబ్బం గడుపుకోవడం కోసమే హామీలు ఇస్తున్నారని వాటిని అమలు చేయడం లో విస్మరించడం జరుగుతుందన్నారు.నేటి కొత్త ప్రభుత్వ లోనైన సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కిసాన్ కాంగ్రెసు రాష్ట్ర కో-ఆర్డినేటర్ పెరుమాండ గుట్టయ్య గౌడ్,మాజీ జడ్పీటిసి హెచ్ వెంకటేశ్వర్లు,మండల జర్నలిస్టులు బొడ్డు అశోక్,మస్కపురి కుమార స్వామి,మద్ది వేంకటేశ్వర్లు,మస్కపురి సుధాకర్,నగేష్,జగన్,జిలకర శ్రీనాథ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరికుంట్ల మౌనేందర్,జిలకర యాలద్రి,వెన్నాం క్రాంతి రెడ్డి,చదల హెల్యా,పయ్యావుల భిక్షం తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నేత కనకయ్య ఆశయాలను కొనసాగిస్తాం

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్ట్11:** తాను నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజలతో మమేకమై నిరంతరం ప్రజా శ్రేయస్ కోసం అంకితమై పనిచేసిన కీర్తిశేషులు మాజీ జెడ్పిటిసి లంజపల్లి కనకయ్య ఆశయాలను కొనసాగిస్తామని పలువురు వక్తలు పేర్కొన్నారు.మండల పరిధిలోని జూపెడ గ్రామానికి చెందిన కీర్తిశేషులు మాజీ జెడ్పిటిసి లంజపల్లి కనకయ్య రెండవ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన కుమారులు ఎల్.శ్రీనివాస్, శ్రీకాంత్ లు మాట్లాడుతూ...మా నాన్నగారు చిన్నతనం నుండి కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశారని చెప్పారు.మా అమ్మ స్వర్గీయ అంజమ్మ మాజీ ఎంపీటీసీ గా పని చేశారని మా నాన్న కనకయ్య తిరుమలాయపాలెం మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు శక్తిమంచని లేకుండా కృషి చేశారని ఆయన బాటలో మేము కూడా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు పనిచేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎల్.రజిత శ్రీనివాస్, నాగార్జున వనవాసం,నరేందర్ రెడ్డి,మట్టే వీరబాబు, జంపాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అందర్నీ చల్లంగా చూడు తల్లి

**- టీవైజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు**





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్ట్11:** రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తూ అందరినీ చల్లంగా చూడాలని యాప్రాల్ పెద్దమ్మ తల్లిని టీవైజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు వేడుకున్నారు.ఆదివారం మల్కాజిగిరి జిల్లా యాప్రాల్ పెద్దమ్మ తల్లి దేవస్థానం ముదిరాజ్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన బోనాల ఉత్సవాల ఆహ్వానం మేరకు ఆయన హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జితేందర్ రావును ఆ దేవస్థాన ముదిరాజ్ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో శ్రీ పెద్దమ్మ తల్లి ముదిరాజ్ కమిటీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ముదిరాజ్,చంద్రయ్య ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి ఆకుల నరేష్ ముదిరాజ్, కోశాధికారి సాయిబాబా ముదిరాజ్,కార్యదర్శి కొండయ్య ముదిరాజ్,సహాయ కార్యదర్శులు గోపాల్ ముదిరాజ్, ఆనంద్ ముదిరాజ్,బాబు ముదిరాజ్, సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## చెక్ డ్యామ్‌లో నీట మునిగి వ్యక్తి మృతి

**తొలి అక్షరం/పాపన్నపేట,ఆగస్టు11:** ఏడుపాయల చెక్ డ్యాంలో ఆదివారం స్నానం చేయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి నీట మునిగి మృతి చెందాడు.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు సంగారెడ్డి జిల్లా బుదేరా కు చెందిన చాకలి గోపాల్(44) కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.అతని నాయనమ్మ చనిపోవడంతో నిద్ర చేయడం కోసం శనివారం ఏడుపాయలకు వచ్చారు.ఆదివారం ఉదయం స్నానం చేసేందుకు గోపాల్ చెక్ డ్యాం వద్దకు వెళ్లాడు.స్నానం చేస్తూ ప్రమాదవశాత్తు నీట మునిగి పోయాడు.కుటుంబీకులు గమనించి స్థానికుల సాయంతో చెక్ డ్యామ్ లో గాలించారు.పోలీసులకు సమాచారం అందించడంతో వారు ఘటనా స్థలానికి చేరుకొని చెక్ డ్యామ్ లో గాలించి మృతదేహాన్ని వెలికి తీశారు.పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు కొడుకు వివేకానంద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.



## తాడూరు వెంకటేశ్వర స్వామికి సువర్ణ కంకణ

**- నాలాయిర దివ్య ప్రభంద సేవా పురస్కార అవార్డు**







**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు), ఆగస్ట్11:** హైదరాబాద్ సాహితి సాంస్కృతిక కళా వేదిక సివి రామన్ ఆకాడమి ఆ సంస్థ అధ్యక్షులు శ్రీకృష్ణ చాముండేశ్వర మహిర్షి సాలగ్రామం తెజో విభూషణ్ వారి కార్యవర్గ సమక్షంలో ఆదివారం శ్రీ తాడూరు వెంకటేశ్వర స్వామికి వివిధ ఆధ్యాత్మిక సేవల్లో సమాజ సేవల్లో సంస్కృతిక సేవలకి భక్తి ప్రచారకులుగా, శ్రీవైష్ణవ తత్వాన్ని శ్రీ నాలాయిర దివ్య ప్రభంద పారాయణము,భగంతుడి సేవలో నిమగ్నమై ఉన్నఎన్నో సేవా కార్యక్రమాల చేసిన ఘనత గుర్తించి ఆదివారం విశిష్ట సాహితి సేవా పురస్కారముతో పాటు,సువర్ణ కంకణము,నాలాయిర దివ్య ప్రభంద సేవా అవార్డు మన చాతాద శ్రీవైష్ణవ కులస్థుడిగా ప్రప్రథమంగా అందుకున్నారు.వీరికివే మా ఉమ్మడి హైదరాబాద్ వరంగల్ జిల్లా తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా గౌరవాధ్యక్షులు రంగనాధ స్వామి,న్యాయవాది ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా సుదర్శన నారసింహ యాగము

**- ఆలయ చైర్మన్ ఏర్ర జగన్మోహన్ రెడ్డి**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు),ఆగస్ట్11:** భూనీలా సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానము నర్సంపేట ఆదివారం ఉదయం 10గంటలకు శ్రావణ మాస విశేష పూజల్లో స్వాతి నక్షత్ర ప్రయుక్త సుదర్శన నరసింహ యాగము కనుల పండుగగా మహా వైభవోపేతముగా జరిగినది.ఈ యాగం విశేషణ అర్థములను అర్చకులు శ్రీ సంపన్ ముడుంబై రామానుజాచార్యులు భక్తులకు వివరించి స్వామి వారి కృపా కటాక్షములను ఏ విధంగా పొందాలో ఆ స్వామిని ఎలా అనుసరించాలో చెప్పి భక్తులందరినీ కూడా తరింప చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎర్ర జగన్మోహన్ రెడ్డి,కమిటీ సభ్యులు వేంశెట్టి శ్రీనివాస్, దుబ్బా రమేష్,సుధాకర్,భక్తులు శ్రీ వైష్ణవ మహిళ ఐక్యవేదిక వరంగల్ బృందం వారిచే విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం నరసింహ యాగంలో పాల్గొని వారి వారి కోర్కెలు తీర్చుకొని స్వామివారి కృపకు పాత్రులైనారు.ఆలయ ప్రధాన అర్చకులు సంపత్ ముడుంబై రామానుజాచార్యులు అందరికి మంగళశశానములు అందించారు. ఆనంతరం ప్రసాద వితరనతో కార్యక్రమం సుసంపన్నం ఐనది.



## ఏడుపాయల దేవస్థానానికి రక్షణ కరువు

**- హుండీల దోపిడీకి అధికారుల నిర్లక్ష్యమే కారణం**

**- పాపన్నపేట బజరంగ్దళ్ శాఖ ఆగ్రహం**



**తొలి అక్షరం/పాపన్నపేట,ఆగస్టు11:** మెదక్ జిల్లాలోని ప్రఖ్యాత ఏడుపాయల దేవస్థానం లో వరుసగా దోపిడీ జరుగుతుంది.ఈ దోపిడీకి అధికారుల నిర్లక్ష్యమే కారణమని పాపన్నపేట బజరంగ్దళ్ అధ్యక్షులు బోల కృష్ణ పేర్కొన్నారు.ఏడుపాయల దేవస్థానానికి పూర్తిగా రక్షణ కరువైందని,అధికారులు చుట్టపు చూపుగా రావడం,సరైన అజమాయిషీ లేనందునే కిందిస్థాయి సిబ్బంది విధుల్లో పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాత్రిపూట విధులు నిర్వహించే సిబ్బంది నామమాత్రంగా డ్యూటీ చేస్తున్నారని,పలుమార్లు దేవస్థానం హుండీలు చోరీకి గురైనా ఇంకా నిర్లక్ష్యం వహిస్తున్నారని బజరంగ్దళ్ నాయకులు మండిపడ్డారు. చోరీకి పాల్పడిన దుండగులను వెంటనే పట్టుకొని శిక్షించాలని పాపన్నపేట మండల బజరంగ్దళ్ అధ్యక్షులు బోల కృష్ణ డిమాండ్ చేశారు.కోట్లలో ఆదాయం ఉన్నా దేవాదాయ శాఖ ఏడుపాయలను పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో గోరక్ష ప్రముఖ్ చరణ్,కార్యకర్తలు దుర్గాప్రసాద్ శివ,దుర్గాప్రసాద్,ప్రదీప్,రమేష్,శంకర్ తదితరులు ఉన్నారు.౦

## నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన కే.జగదీష్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్ట్11:** తొర్రూర్ నూతన సీఐగా ఆదివారం కే.జగదీష్ బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ పనిచేస్తున్న సీఐ బదిలీపై వెళ్లడంతో ఆ స్థానంలో కే.జగదీష్ ను నియమించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ....శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు.

## బెల్లం పట్టిక పట్టివేత

**- 2 క్వింటాల నల్ల బెల్లం,10 పట్టిక**

**- ఎస్సై చిర్ర రమేష్ బాబు**

**తొలి అక్షరం/నెల్లికుదురు,ఆగస్ట్11:** అక్రమంగా తరలిస్తున్న నిషేధిత నల్లబెల్లం,పట్టిక ను స్వాధీనం చేసుకోవటాం జరిగిందని ఎస్సై చిర్ర రమేష్ బాబు వెల్లడించారు.ఆదివారం నెల్లికుదురు X రోడ్డు వద్ద నల్ల బెల్లం, పటిక లోడు తో వెల్లుతున్న ఒక కారును తనిఖీ చేయగా అక్రమంగా నిషేధిత నల్లబెల్లం పట్టిక పట్టుకొనగా అందులో 20 బస్తాలు పటిక-10 క్వింటాలు,2 క్వింటల్ నల్ల బెల్లం ను స్వాధీనం చేసుకొవడంజరిగిందన్నారు. నిందితులు కలవల గ్రామా శివారు ముత్యాలమ్మ తండా ఎచ్ఓ తవుర్య తండా చెందిన గూగులోత్ రమేశ్,వాంకుడోతు కల్వల తండా కు చెందిన భూక్యా రాంచంద్రు కేసముద్రం మండలం నకు చెందిన వారు కాగా కారును స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదుచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆమె జీవితం ఎందరికో ఆదర్శం

- సంఘ సేవకురాలు ఇందిర
- ఆర్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎన్. ఇందిర




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్ట్11:** ఇందిర ఆర్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎన్. ఇందిర చిన్నతనం నుండి పాటలు వినడం నేర్చుకోవడం హాబీగా మారిపోయింది.అమ్మ నాన్నల ప్రోత్సహంతో సంగీతం నేరకోవడం నాన్న సెంట్రల్ డిపార్మెంట్ రైల్వే ఉద్యోగి కావడం వలన బొంబాయి, చెన్నై,బెంగళూరు,విజయవాడ ప్రాంతాలలో నివాసం చేసినందున అక్కడి వాతావరణం,సామజిక పరిస్థితులు సాంప్రదాయ పద్ధతుల అవగాహన చేసుకొని తెలుగు, హింది,తమిళ భాషలు నేర్చుకొని హైదరాబాద్ కోటి ఉమెన్స్ కాలేజీ లో డిగ్రీ పూర్తి చేసి సామజిక, సాహిత్య,సాంస్కృతిక,ధార్మిక సేవలో, అనాదలకు, పేదలకు, వృద్దులకు, దాన ధర్మాలు చేస్తూ తల్లి దండ్రుల పేరును సార్ధకత చేస్తూ ఆదర్శ జీవితం జీవిస్తూ తనకంటూ ఒక ప్రత్యేక గౌరవాన్ని సమాజం లో నెలకొల్పుకొని వ్యాపారంలో వచ్చిన ఆదాయాన్ని నిరుపేదలకు, ఆర్థులకు, అందజేత్తు గుప్త దానాలు చేయడం లో ఆదర్శం గా ఉండి



నిరాడంబరంగా ఉంటూ ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ ద్వారా సినీ గేయాలు, తెలుగు తమిళ హింది భాషలో నైపుణ్యాయాన్ని పొంది రొమాంటిక్ సింగర్ గా గుర్తింపును పొందిన శ్రీమతి ఇందిర గారు నిగర్వి, స్నేహశీలి, పొరుగు వారికి సహాయం చేయడంలో ముందుండి తనకంటూ ప్రత్యేక ను కలిగి కవితలు రాస్తూ సామాజికంగా ఆర్ధికంగా మహిళలు ముందుకు సాగిపోవాలని ఆత్మ స్థైర్యం కలిగి ఉండాలని విద్యా ఉద్యోగాలలో స్థిరపడి ఆదర్శంగా నలుగురుకి సహాయం ఉన్నదాంట్లో చెయ్యాలని




మంచిని పంచాలని పెంచాలని సమాజానికి మనం ఏది ఇస్తే అదే తిరిగి మనకు వస్తుందని స్నేహ భావాన్ని కలిగి ఉండాలని ఈర్ష ద్వేషం విడనాడాలని సంతోషమే సగం బలమని నవ్వుతూ నవ్విస్తూ ఉండాలని అప్పుడే ఆరోగ్యాంగా ఉండగలుగు తామని నమ్మే వ్యక్తుల్లో తాను ఒకరు.తన బాటలో కూతురు వైష్ణవి ఇంటర్ చదువుతూ నాట్యము,సంగీతంలో ప్రవీణ్యతను సంపాదించి కుమారుడు దాము మల్టీ మీడిలో పోస్ట్ గ్రాడ్యువేషన్ పూర్తి చేశారు.భర్త నాగరాజన్ ప్రోత్సాహంతో గురువుకులు మిత్రుల ప్రోత్సాహంతో సినిమా రంగంలో నిర్మాత, దర్శకురాలుగా "ఇందు మై డార్లింగ్" నిర్మాణ భాధ్యతలు చేపట్టానున్న ఇందిర సమాజానికి




మంచి చేయడంలో ముందున్నందుకు సంతోషంగా ఉంటున్న. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలపై ప్రతిబింభించే గేయాలు, షాట్ మూవీ చేయనున్నట్లు తెలిపారు.ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొదటి వార్షికోత్సవం సందర్భంగా సర్వీస్ లెజెండరి అవార్డ్స్ గాయకులు,స్వచ్ఛంద సేవకులకు 60 మందికి శ్రీ త్యాగరాయ గాన,చిక్కడపల్లి హైదరాబాద్ లో ఇవ్వడం సంతోషం గా ఉంది.మీ అందరి ఆధారాభిమానాలు ప్రోత్సాహం తో ముందుకు సాగిపోవాలని నా ఆకాంక్ష.బెస్ట్ సింగర్ అవార్డు,ఉత్తమ గాయని,రొమాంటిక్ సింగర్,నంది అవార్డు అందుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను.సంస్థ ఉపాధ్యక్షులగా డా.ఆలూరి విల్సన్ సహాయ సహకారాలు అందజేస్తూ ఫౌండేషన్ ను మరింత ముందుకు నడిపించాలని కోరుకుంటున్నాను.

# సర్వైకల్ క్యాన్సర్ వ్యాధి పట్ల పెద్ద ఎత్తున సమాజంలోనికి తీసుకువెళ్ళాలి

- అబ్బ్రిక్ అండ్ గైనిక్ హెచ్ఓడి డాక్టర్ ఛాయా దేవి












**తొలి అక్షరం/కూకట్ పల్లి,ఆగస్టు 11:** సర్వైకల్ క్యాన్సర్ వ్యాధి పట్ల పెద్ద ఎత్తున సమాజం లోనికి తీసుకు వెళ్ళాలని రామ్దేవ్ రావు ఆసుపత్రి అబ్బ్రిక్ అండ్ గైనిక్ హెచ్ఓడి డాక్టర్ ఛాయా దేవి అన్నారు. సర్వైకల్ క్యాన్సర్ పట్ల రాందేవ్ రావ్ హాస్పిటల్ గత సంకాలం నుండి 2500 మంది వరకు వాక్సినేషన్ చేయటం జరిగింది. దీనిలో 1500 మంది 9 నుంచి 14 సం ఉన్న పిల్లలకు ఫ్రీ వాక్సినేషన్ ఇవ్వటం జరిగింది. సమాజానికి సేవ చేయటం లో , సమాజానికి ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించటం లో రాందేవ్ రావ్ హాస్పిటల్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రథమ సంవత్సరం అయిన సందర్భంగా ఆదివారం రాందేవ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో అవగాహన రన్ , వాక్ ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాందేవ్ రావ్ హాస్పిటల్ కన్సల్టెంట్ డాక్టర్స్ ( స్పెషలిస్ట్, సూపర్ స్పెషలిస్ట్ ), డ్యూటీ డాక్టర్స్, అడ్మిన్ మేనేజర్లు, ఇతర పారామెడికల్ సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఛాయా దేవి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ తీసుకొని ఈ వ్యాధిని జీవిత కాలమంతా నివారించాలన్నారు. సర్వైకల్ క్యాన్సర్ వ్యాధి పట్ల పెద్ద ఎత్తున సమాజం లోనికి తీసుకు వెళ్ళటానికి ప్రయత్నాలు చేస్తున్న రాందేవ్ రావ్ హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.. జనరల్ , లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ శ్రీనివాసులు పచమట్ల మాట్లాడుతూ హాస్పిటల్ లో పని చేస్తున్న ప్రతి ఒక్క సిబ్బంది ఆరోగ్యం గా ఉండటం వలన సమాజానికి మంచి ఆరోగ్యాన్ని అందించగలుగుతామని ఆయన పేర్కొన్నారు.అందువలన హాస్పిటల్ లోని గ్రేడ్ 4 సిబ్బంది మొదలుకొని నర్సెస్, పారామెడికల్ సిబ్బంది,డ్యూటీ డాక్టర్స్, కన్సల్టెంట్ డాక్టర్స్ అందరూ తమ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలి అని, దీని కొరకు రోజు ప్రతిఒక్కరూ 30 నిమిషాలు వ్యాయామం చేయాలి అని సూచించారు. హాస్పటల్ మెడికల్ డైరెక్టర్ %ణతీ%. కమలాకర్ గారు మాట్లాడుతూ ఈ వాక్సినేషన్ కార్యక్రమాన్ని సమాజం లో మరింత ముందుకు తీసుకువెళ్ళాలి అని సూచించారు. ప్రతిఒక్కరూ వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ కలిగి ఉండాలి అని, రోజుకు 30 నుంచి 60 నిమిషాలు వ్యాయామం చేయాలి అని సూచించారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యం గా ఉండటం వలన ఆరోగ్యవంతమైన సమాజాన్ని రేపటి తరాలకోసం




నిర్మించగలుగుతామని ఆయన పేర్కొన్నారు. ఈ ఫ్రీ వాక్సినేషన్ కార్యక్రమానికి సహకరిస్తున్న విక్రమ్ దేవ్ కి , మీరా రావ్ కి , అపర్ణ రావ్ కి, ప్రశాంత్ రెడ్డి కి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. హాస్పటల్ సీఈఓ డాక్టర్ యోబు మాట్లాడుతూ ఈ కార్యక్రమం లో పాల్గొని విజయంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.ఈ 5 కె రన్ , వాక్ లో కన్సల్టెంట్ లు డాక్టర్ లోకేష్ రెడ్డి, డాక్టర్ ఆదిత్య , డాక్టర్. ప్రమోదినీ, డాక్టర్ పావని,డాక్టర్ .మంజుల ( ఆప్తమోలజీ), డాక్టర్ మంజుల ( ఆబ్బ్రిక్),డాక్టర్ సుధా రాణి ( అనస్థీషియా), డాక్టర్ సుప్రియ, డ్యూటీ డాక్టర్స్ డాక్టర్ లావణ్య ,డాక్టర్ శృతి, డాక్టర్ ప్రిన్సీ,డాక్టర్ శృతి ,డాక్టర్ అక్షిత,డాక్టర్ అనురాధ, అడ్మిన్ మేనేజర్లు రమాదేవి, ప్రదీప్, క్రాంతి కుమార్, రణ దీప్, సురేష్ రాజు , భారతి, నాగేంద్ర , నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ అర్చనా , వైస్ ప్రిన్సిపాల్ సెలీనా , విద్యార్థులు, గ్రేడ్ 4 సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసిన కార్పొరేటర్ రవీందర్ యాదవ్, నేతలు





**తొలి అక్షరం/హనుమకొండ, ఆగస్టు 11:** హనుమకొండలో పలు వివాహ కార్యక్రమాలకు హాజరు కావడానికి హనుమకొండ జిల్లాకు విచ్చేస్తున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి స్వాగతం.. పలికారు. ఈ సందర్భంగా జక్కుల రవీందర్ యాదవ్ 62వ డివిజన్ కార్పొరేటర్, వారితోపాటు 10వ డివిజన్ కార్పొరేటర్ తోట వెంకన్న, మహిళా అధ్యక్షురాలు బంక సరళ–సంపత్ యాదవ్, నీలం రజినివేణు, కుమార్, బొంద్యాలు, రమేష్, శ్రీనివాస్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంటాత్మకూర్ శివారులో పేకాట రాయుళ్ల అరెస్ట్..



**తొలి అక్షరం/పరకాల, ఆగస్టు 11:**దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని కంటాత్మకూర్ గ్రామ శివారులో ఆదివారం కొంత మంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు దామెర పోలీసులు వెళ్లి వారిని పట్టుకుని, వారి వద్ద నుండి రూ.1,150, రెండు సెల్ ఫోన్లు, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నామని, ఇందులో కంటాత్మకూర్ కు చెందిన ఐదుగురు వ్యక్తులు 1) బాయి కుమారస్వామి 2) బాయి శివకుమార్ 3) చిన్న రాజయ్య 4) గండి సమ్మయ్య, 5) బాయి అన్విత్ రాజ్ ఉన్నారని, వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న వైయస్సార్



**తొలి అక్షరం/మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా,ఆగస్టు 11:** మేడ్చల్– మల్కాజ్గిరి జిల్లా ఘట్కేసర్ మండలం చౌదరిగూడ గ్రామంలో శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం విజయపురి కాలనీ లో శ్రీ గణపతి మరియు శ్రీ ఆంజనేయ స్వామి వారి విగ్రహాన్ని కాలనీ పెద్దల సమక్షంలో ప్రతిష్టించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వైయస్సార్ మాట్లాడుతు దాతల సహకారంతో గుడి అభివృద్ధి చేస్తున్నానందుకు కమిటీ కి అభినందనలు తెలిపారు, హిందూ ధర్మ పరిరక్షణకు దేవాలయల అభివృద్ధికి అందరం కలిసికట్టుగా పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ బుచ్చి రెడ్డి, నాయకులు వెంకటేష్, దర్మకర్తలు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ మాస శ్రీ వైష్ణవ మహిళామానుల తాంబూల ఉత్సవాలు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్ట్11:**భూనీలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ మాసస్తావాలలో భాగంగా శ్రీ వైష్ణవ మహిళా విభాగం వరంగల్ శాఖ వారు మహిళలు తోలుత సుదర్శనం యాగంలో పాల్గొన్నారు. ఆలయ అర్చక స్వామి శ్రీ శ్రీవిద్య రామానుజాచార్య వేడుకలకు వచ్చిన ముత్తయిదువ మహిళలకు పసుపు కుంకుమ వాయినం తాంబూలం ఘనంగా 35 మహిళా వైష్ణవులకు ఒకరినొకరు సౌభాగ్యము కోసమై పూజాదికాలు నుదుటి కుంకుమ బొట్టు పెట్టుకొని అంనందోస్తావాలతో చేసుకున్నారు. సాపాటు కార్యక్రమం తో కార్యక్రమం ముగిసినది.



## రాజస్థాన్‌లో మహేశ్ బాబు ఫ్యామిలీ.. స్పెషల్ అట్రాక్షన్‌గా సితార..

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు ఇటీవలే తన పుట్టిన రోజు (ఆగస్టు 09)ను గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకున్నాడు. ఈ సందర్భంగా పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు సూపర్ స్టార్ కు ర్త్ డే విషెస్ చెప్పారు.ఇదిలా ఉంటే ప్రస్తుతంమహేశ్ బాబు ఫ్యామిలీ రాజస్థాన్ లో సేద తీరుతోంది.మహేశ్ బాబు సతీమణి నమ్రతా శిరోద్కర్, కూతురు ఘట్టమనేని సితార, కుమారుడు గౌతమ్ లు రాజస్థాన్ పర్యటనకు వెళ్లారు. వారి వెంట స్నేహితులు కూడా ఉన్నారు.రాజస్థాన్ లోని పలు పర్యాటక ప్రదేశాలతో పాటు షాపింగ్ చేస్తూ ఫొటోలకు పోజులిచ్చారు. ప్రస్తుతం మహేశ్ ఫ్యామిలీ రాజస్థాన్ వెకేషన్ కు సంబంధించిన ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో బాగా వైరలవుతున్నాయి.కాగా మహేశ్ బాబు పుట్టిన రోజు వేడుకలు రాజస్థాన్ రాజధాని జైపూర్ లోనే జరిగినట్లు తెలుస్తోంది. వెకేషన్ ను పూర్తి చేసుకున్న వార ఆదివారం(ఆగస్టు 11) తిరిగి హైదరాబాద్ చేరుకున్నారుఇక ల విషయానికి వస్తే..ఈ ఏడాది సంక్రాంతికి గుంటూరు కారంతో అలరించిన మహేశ్ బాబు ఇప్పుడు రాజమౌళితో ఒక చేస్తున్నాడు.త్వరలోనే ఈ షూటింగ్ పట్టాలెక్కనుంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకు సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతు న్నాయి.ఇక ఈ కోసమే మహేష్ తన పూర్తి లుక్‌ను మార్చేశారు

# లిప్ లాక్ సీన్స్.. చాలా అవకాశాలు కోల్పోయాను: మృణాల్ ఠాకూర్

సీతారామంతో తెలుగు అడియన్స్ హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది హీరోయిన్ మృణాల్ ఠాకూర్. తొలి చిత్రంతోనే కథానాయికగా ప్రశంసలు అందుకున్న మృణాల్ ఆ తర్వాత మాత్రం తెలుగులో వరుస ఆఫర్స్ అందుకుంటూ స్టార్ డమ్ సొంతం చేసుకుంది.మొదట్లో బుల్లితెరపై పలు సీరియల్స్ చేసిన ఈ బెంగాలీ బ్యూటీ.. ఆ తర్వాత మాతృభాషతోపాటు హిందీలో పలు ల్లో నటించింది. హిందీలో సూపర్ 30, జెర్సీ చిత్రాల్లో నటించింది. తెలుగులో సీతారామం తో సీతామహాలక్ష్మి పాత్రతో మరింత దగ్గరయ్యింది.ఈ మూవీ తర్వాత హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ చిత్రాలతో సూపర్ హిట్స్ అందుకుంది. కానీ ఆతర్వాత తెలుగులో మృణాల్ కు అవకాశాలు తగ్గిపోయాయి. ఇటీవలే తమిళంలో హీరో శివకార్తికేయన్ కు జంటగా నటించే అవకాశం కూడా చేజార్చుకుందనే ప్రచారం జరిగింది.అయితే ఇప్పటివరకు హోమ్లీ పాత్రలతో ప్రేక్షకులకు దగ్గరైన మృణాల్, కెరీర్ మొదట్లో లిప్ లాక్ సన్నివేశాల్లో నటించి తల్లిదండ్రులకు షాకిచ్చిందట. అలాంటి సన్నివేశాల్లో నటించడాన్ని మృణాల్ ఠాకూర్ తల్లిదండ్రులు తీవ్రంగా వ్యతిరేకించారట.దీంతో లిప్ లాక్ సన్నివేశాల్లో నటించకూడదని అనుకున్నారట. దీంతో పలు అవకాశాలను కోల్పోయానని అన్నారు. ఆ తర్వాత తల్లిదండ్రులను ఒప్పించి ముద్దు సన్నివేశాల్లో నటించడం తనకు అవసరమని తెలిపిందట.దీంతో లిప్ లాక్ సన్నివేశాల్లో నటించకూడదని అనుకున్నారట. దీంతో పలు అవకాశాలను కోల్పోయానని అన్నారు. ఆ తర్వాత తల్లిదండ్రులను ఒప్పించి ముద్దు సన్నివేశాల్లో నటించడం తనకు అవసరమని తెలిపిందట.



# తెలుగు ట్వీట్స్‌కు రిప్లై ఇవ్వట్లేదన్న అభిమాని: మాళవిక

**ఇంటర్నెట్ డెస్క్:** సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే హీరోయిన్ మాళవికా మోహనన్. తన కొత్త సినిమా 'తంగలాన్' ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటికే పలుమార్లు అభిమానులతో ఎక్స్‌లో చిట్‌చాట్ నిర్వహించిన ఆమె..ఆదివారం మరోసారి వారితో చాట్ చేశారు. ఈ క్రమంలో తానెన్ని సార్లు ట్వీట్ చేసినా నటి నుంచి సమాధానం రాకపోవడంతో 'మాళవిక.. తెలుగు ట్వీట్స్‌కు రిప్లై ఇవ్వట్లేదు' అని ఓ అభిమాని కాస్త అసహనానికి గురయ్యాడు. అదే ట్వీట్‌లో 'తంగలాన్' మంచి విజయం అందుకోవాలని ఆకాంక్షించాడు. ఎట్టకేలకు సదరు అభిమాని ట్వీట్‌పై మాళవిక స్పందించారు. "అది నిజం కాదు. నా స్నేహితుల్లో కొంతమంది తెలుగువారే. తెలుగు ప్రజలంటే నాకు ఇష్టం. అందుకే తెలుగులో ఓ సినిమా (రాజాసాబ్: ప్రభాస్ హీరో) కూడా చేస్తున్నా. మీరంతా నన్ను ఆదరించాలి" అని కోరారు. మరికొన్ని క్వశ్చన్–ఆన్సర్స్ ఇవీ.. చెన్నైలో ఏ థియేటర్‌లో 'తంగలాన్' చూసేందుకు ప్లాన్ చేశారు? మాళవిక: 'తంగలాన్' ఫస్ట్ డే ఫస్ట్ షో చూడడం కోసం ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్నా. తప్పకుండా చెన్నైలోనే చూస్తా. ఏ థియేటర్‌లో చూడాలో సలహా ఇవ్వండి విక్రమ్ గురించి ఏమైనా చెబుతారా? మాళవిక: ఈ సినిమాలోని విక్రమ్ నటన చూసి అందరూ ఆశ్చర్యపోతారు. ఆయన యాక్టింగ్ అద్భుతం ఏ సినిమా కోసం బాగా కష్టపడ్డారు? మాళవిక: 'తంగలాన్' కోసం ఎక్కువగా శ్రమించా ఈ సినిమాలో మీరు విక్రమ్‌కు సోదరిగా నటించారని అనుకుంటున్నా. మాళవిక: కాదు మీ లక్ష్యం ఏంటి? మాళవిక: బోల్డ్, స్ట్రాంగ్ పెర్ఫామెన్స్ చేయాలి. సూపర్‌స్టార్ స్టేటస్ అందుకోవాలి బయోపిక్‌లో నటించే ఆసక్తి ఉందా? మాళవిక: పరుగుల రాణి పీటీ ఉష బయోపిక్‌లో నటించాలనేది నా డ్రీమ్. నేను ట్రాక్ రన్నర్‌గా ఉన్న సమయంలో ఆమె నుంచి ఎంతో స్ఫూర్తి పొందా 'సర్దార్ 2' గురించి చెప్పండి? మాళవిక: కార్తితో కలిసి నటించాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నా. ఈ చిత్రంతో కల నెరవేరింది. ప్రభాస్‌పై మీ అభిప్రాయం? మాళవిక: చిత్రీకరణలో పాల్గొన్న ప్రతిసారి రుచికరమైన ఆహారాన్ని అందిస్తారు.విక్రమ్ హీరోగా దర్శకుడు పా. రంజిత్ తెరకెక్కించిన చిత్రం 'తంగలాన్'. స్వాతంత్ర్యానికి పూర్వం కోలార్ గోల్డ్ ఫీల్డ్స్‌లో జరిగిన పలు సంఘటనల ఆధారంగా తెరకెక్కించారు. ఈ నెల 15న విడుదల కానుంది. ఈ మూవీకి ప్రీక్వెల్ లేదా సీక్వెల్ చేసేందుకు అవకాశముందని విక్రమ్ ఇటీవల తెలిపారు. తర్వాతి భాగాన్ని తప్పకుండా చేస్తామని.. దీనికోసం నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నట్లు స్పష్టత ఇచ్చారు. నాలుగు భాగాలుగా రూపొందించే అవకాశం ఉందన్నారు.





## మీ మనసూ అందమైనదే.. వయనాడ్ బాధితుల కోసం సంయుక్త ఏం చేసిందో తెలుసా?

కేరళలోని వయనాడ్ లో కొండ చరియలు విరిగి పడి సుమారు 300 మందికి పైగా మృత్యువాత పడ్డార. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. ఇప్పటికీ ఈ విషాద ఘటన నుంచి వయనాడ్ ఇంకా పూర్తిగా కోలుకోలేదు.చాలామంది ఆచూకీ తెలియడం లేదని బాధిత కుటుంబాలు బోరు మంటున్నాయి. మరోవైపు వయనాడ్ విపత్తు బాధితులను ఆదుకునేందుకు వివిధ రంగాల సెలబ్రిటీలు ముందుకొస్తున్నారు. తమ వంతు సాయంగా విరాళాలు అందజేస్తున్నారు. తాజాగా స్టార్ హీరోయిన్ సంయుక్త మేనన్ వయనాడ్ బాధితులను ఆదుకునేందుకు ముందుకొచ్చింది. అక్కడ సహాయ కార్యక్రమాలు చేస్తున్న విశ్వశాంతి ఫౌండేషన్ కు తన విరాళం చెక్ ను అందజేసింది. దీనికి సంబంధించిన సమాచారాన్ని, ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసిన ఈ ముద్దుగుమ్మ ఈ విషాద ఘటన నుంచి వయనాడ త్వరగా కోలుకోవాలని ప్రార్థించింది. ' వయనాడ్ ప్రజలకు ఎదురైన విపత్తు ఎంతో ఆవేదనను కలిగిస్తోంది. ఈ కష్ట సమయంలో వారికి అండగా నిలబడి, నా వంతు సహాయం అందిస్తున్నాను. విశ్వశాంతి ఫౌండేషన్ వయనాడ్ లో చేస్తున్న పలు సేవా కార్యక్రమాలకు నా వంతు సహాయం అందించా. వయనాడ్ కు సపోర్ట్ గా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. అక్కడి ప్రజలు ఈ విపత్తు నుంచి కోలుకోవాలని ప్రార్థిస్తున్నా' అంటూ ఇన్ స్టా స్టోరీస్ లో పోస్ట్ పెట్టింది సంయుక్త.ప్రస్తుతం సంయుక్త షేర్ చేసిన పోస్ట్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. ఆమె చేసిన మంచి పనిపై అభిమానులు, నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఈ మధ్యన లతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొంటోంది అందాల తార. మహిళల సంక్షేమం కోసం ఆదిశక్తి అనే ఫౌండేషన్ స్థాపించి సేవలు అందిస్తోంది.ఇక పవన్ కల్యాణ్ నటించిన భీమ్లా నాయక్ తో తెలుగు ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది సంయుక్త. ఆ తర్వాత బింబిసారతో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టింది. ధనుష్ తో సార్, సాయి ధరమ్ తేజ్ తో కలిసి విరూపాక్ష వంటి సూపర్ హిట్ ల్లో నటించిందీ మలయాళ ముద్దుగుమ్మ. ప్రస్తుతం నిఖిల్ తో కలిసి స్వయంభు అనే లో నటిస్తోంది.

## సమంత సినిమా రీమేక్‌లో నటించడానికి భయపడటం లేదు.. కీర్తి సురేష్ సెన్సేషనల్ కామెంట్స్..



విభిన్నమైన కథలను ఎంచుకుంటూ నటిగా ప్రశంసలు అందుకుంది హీరోయిన్ కీర్తి సురేష్. నేను శైలజ తో కథానాయికగా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన కీర్తి.. ఆ తర్వాత మహానటి తో ఉత్తమ నటిగా జాతీయ అవార్డ్ అందుకుంది. ఆ తర్వాత తెలుగు, తమిళంలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ప్రస్తుతం తమిళం, హిందీలో వరుస లు చేస్తుంది. గ్లామరస్ రోల్స్ కాకుండా లేడీ ఓరియెంటెడ్ చిత్రాలు.. వైవిధ్యమైన పాత్రలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. త్వరలోనే బేబీ జాన్ తో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇవ్వబోతుంది. గతంలో తమిళంలో సమంత, విజయ్ దళపతి నటించిన తేరీ కు రీమేక్ గా ఈ ను రూపొందిస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఈ విశేషాలను ఓ ఇంటర్వ్యూలో పంచుకుంది. ఈ చిత్రంలో తన పాత్రను మరింత చక్కగా తీర్చిదిద్దారని.. అడియన్స్ తప్పకుండా తన పాత్రను ఆదరిస్తారని చెప్పుకొచ్చింది.తేరీ లో సమంత పాత్రను చక్కగా తీర్చిదిద్దారని.. ఆమె ఎంతో అందంగా నటించారని.. సామ్ తన పాత్రలో ఎంతో చక్కగా ఒదిగిపోయారని చెప్పుకొచ్చింది. నిజానికి రీమేక్ చిత్రాల్లో నటించడం చాలా కష్టమైన పని అని.. అలాంటి చిత్రాల్లో నటించాలంటే తనకు చాలా భయంగా ఉంటుంది.. కానీ బేబీ జాన్ లో నటించడానికి తాను ఏమాత్రం భయపడటం లేదని.. ఎందుకంటే ఈ లో హీరోయిన్ పాత్రను చాలా అద్భుతంగా రాశారని అన్నారు. అలాగే తన పాత్రను స్క్రీన్ పై చక్కగా చూపించనున్నారని.. కథ పరంగా చిత్రయూనిట్ ఎలాంటి మార్పులు చేయలేదని.. తేరీ విడుదలైన ఎనిమిదేళ్ల తర్వాత బేబీజాన్ ను రూపొందిస్తున్నారని.. ఇప్పుడు పరిస్తితులకు అనుగుణంగా మార్పులు చేశారని..హిందీ మార్కెట్ కు కావాల్సిన విధంగా బేబీ జాన్ ను తెరకెక్కిస్తున్నారని కీర్తి సురేశ్ చెప్పుకొచ్చింది.కీర్తి సురేష్ నటిస్తోన్న బేబీ జాన్ చిత్రంలో బాలీవుడ్ హీరో వరుణ్ ధావన్ హీరోగా నటిస్తున్నారు. ఇందులో వామికా గబ్బి కీలకపాత్ర పోషిస్తుంది. ఈ చిత్రానికి కాలీస్ దర్శకత్వం వహిస్తుండగా.. ఇంటెన్స్ యాక్షన్ ను క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 24న రిలీజ్ చేయనున్నారు.

## శ్రద్ధా కపూర్ వేసుకున్న డ్రెస్ ఖరీదు ఎన్ని లక్షలో తెలుసా?

బాలీవుడ్ నటి శ్రద్ధా కపూర్ నటించిన 'స్త్రీ 2' సినిమా కోసం బాలీవుడ్ సినీ అభిమానులు ఎంతో ఆసక్తికరంగా ఎదురుచూస్తూ ఉన్నారు. ఆగస్టు 15న విడుదల కాబోతున్న ఈ సినిమా ప్రమోషన్స్ లో శ్రద్ధ బిజీ బిజీగా గడుపుతూ ఉంది.ముఖ్యంగా శ్రద్ధా కపూర్ ఎరుపు రంగు చీరలు, డ్రెస్ లతో సినిమా ప్రమోషన్స్ లో పాల్గొంటోంది. ఎందుకంటే ఈ సినిమా థీమ్ కు ఎరుపు రంగుకు లింక్ ఉంది కాబట్టి!!తాజాగా ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో ఎరుపు రంగు దుస్తులు ధరించి మరో పోస్టు పెట్టింది. ఇందులో శ్రద్ధ ఎరుపు రంగు ఫ్లోరల్ సిల్క్ డ్రెస్ ను ధరించి కనిపించింది. అయితే ఈ డ్రెస్ విలువ ఎంతో తెలుసా? అక్షరాలా 2 లక్షల రూపాయలు. అనిత డోంగ్రే ఈ డ్రెస్ ను డిజైన్ చేశారు. అందుకే ఈ డ్రెస్ కు ఇంత భారీ ధర ఉంది. నీ–లెంత్ డ్రెస్ మీద ఫ్లోరల్ మోటిఫ్స్ ఉన్నాయి. వీ నెక్ డ్రెస్ మీద చేతులతో చేసిన వర్క్ ఉంది. అయితే అమ్మడి డ్రెస్ ఖరీదు చూసి నోరెళ్ల బెడుతూ ఉన్నారు. కావాలంటే లింక్ మీకు కూడా ఇస్తాం.. కొనాలనుకుంటే కొనేసుకోండి!



## నటుడు మోహన్ బాబుతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు..




తిరుపతిలోని శ్రీ సాయినాథ్ నగర్‌లో ఏర్పాటుచేసిన మోహన్ బాబు యూనివర్సిటీ మొదటి స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించి అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేట్ పట్టాలు అందించారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న ప్రతి విద్యార్థికి అభినందనలు తెలిపారు. ఇంతకాలం తల్లిదండ్రులు ఆర్థికంగా సపోర్ట్ చేయడంతో మీ విద్యాభ్యాసం కొనసాగింది.. ఇకనుంచి మీ జీవితంలో కొత్త అధ్యాయాలు ప్రారంభమవుతాయి. మీ మీద తల్లిదండ్రులు మా అందరి కోరిక మేరకు జాతి భవిష్యత్తుకు గొప్పగా ఉపయోగపడాలి మీరు విజయాలు సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. మీరు సాధించిన సర్టిఫికెట్లతో ఏ స్థానంలో ఉన్న మీతో పాటు పదిమందికి ఉపయోగపడేలా మీ జీవితం ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఒక్కడిగా బతకడం గొప్ప విషయం కాదు మనం బతుకుతూ 10 మందిని బతికించడం చాలా గొప్ప విషయం అన్నారు.